

అమరజీవి అరుణ ఆశయ సాధన కోసం పోరాడుదాం

మహబూబ్ నగర్ : పేదల కోసం నిరంతరం పోరాటం చేసిన అమరజీవి అరుణ ఆశయ సాధన కోసం పోరాడుదామని కే గోపాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో అరుణ 3వ వర్ధంతి సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహబూబ్ నగర్ సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో టౌన్ కమిటీ సభ్యుడు జి రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అరుణ చిత్రపటానికి ఐద్వా రాష్ట్ర నాయకురాలు , ఉమ్మడి జిల్లా కార్య దర్శి వర్గ సభ్యురాలు గీత, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ ఆది విష్ణు అనురాధ కేశవులు, భాను ప్రకాష్ ,భరత్ ,నంద౯ భాస్కర్ ,సత్యం, వరదగాలన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 శుక్రవారం 14 జూలై 2023

సేవాదళ్ విభాగాన్ని బలోపేతం చేయాలి

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, సేవాదళ్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా అన్నారు. జడ్చర్ల మండల సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్‌గా (అధ్యక్షుడు) సీనియర్ నాయకుడు అబ్దుల్ హన్నాన్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మన్నాన్ కు కొత్వాల్, అన్వర్ పాషా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మండలంలో సేవాదళ్ ను పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ నాయకులు ఎండి.ఇద్రీస్, వెంకటలక్ష్మి, లోకనాథ్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీతో..

ప్రాణాలకు ముప్పు

- ఆహారం తాగునుంటి సమస్య ఏర్పడే అవకాశం
- కంపెనీ ఏర్పాటు చేస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటమే ..
- గ్రామాల తీర్మానం లేకుండా నిర్మాణాలు సరికాదు
- అధికారులు, పోలీసుల మద్దతు వల్లే నిర్మాణం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని చిత్తనూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న జూరాల ఆర్గానిక్ ఫార్మ అండ్ ఇండస్ట్రీస్ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆందోళనలు కొనసాగిస్తుంది. వాతావరణ కాలుష్యంతో ప్రజల ప్రాణాలతో చెరగటమాడే ఇటువంటి కంపెనీలను ఏర్పాటు చేసి మా బతుకులను నాశనం చేయొద్దని సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంపెనీ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో సాగయ్యే వరి ధాన్యంతో పాటు సాగునీరు సైతం కొరత అయ్యే అవకాశాలున్నాయని వారు తెలిపారు. ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని కోరుతూ ఒకవైపు ఉద్యమాలు జరుగుతుంటే మరోవైపు శరవేగంగా కంపెనీ పనులు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలకతీతంగా జరుగుతున్న ఆందోళనలకు ప్రజలు పూర్తి సంఘీభావం తెలుపుతున్నారు గత సంవత్సర కాలంగా ఈ ప్రాంత ప్రజలు కంపెనీని ఏర్పాటు చేయవద్దని పోరాటం చేస్తున్నారు. ప్రజాభిప్రాయం లేకుండా ఏర్పాటు చేస్తున్న కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కంపెనీ రోజుకు ఆరు లక్షల లీటర్ల ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఒక లీటర్ ఇథనాల్ ఉత్పత్తికి మూడు కేజీల బియ్యం, నాలుగు లీటర్ల నీరు అవసరమౌతున్నాయి. అంటే రోజుకు 18 లక్షల కిలోల బియ్యం, 24 లక్షల లీటర్ల నీరు అవసరముంటుంది. ఇంత పెద్ద ఎత్తున నీటిని కంపెనీకి ఉపయోగించడం వల్ల సాగు, తాగునీటి కొరత ఏర్పడుతుంది. కంపెనీ నుంచి వెలువడే వ్యర్థ పదార్థాలు బయటికి వదలడంతో కంపెనీ చుట్టు 30 కిలో మీటర్ల వరకు ఉన్న గ్రామాల ప్రజలు అనారోగ్యం బారిన పడుతారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కంపెనీని రద్దు చేయాలని, లేకుంటే నిరవధిక రిలే దీక్షలు చేపడుతామని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఎక్కడైనా కంపెనీని ఏర్పాటు చేయాలంటే ఆ ప్రాంత ప్రజల అంగీకారం తప్పనిసరి. సమీప గ్రామాల నుండి కంపెనీ ఏర్పాటుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదని ధ్రువీకరణ పత్రాలు ఉండాలి. ముఖ్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇటువంటి కంపెనీల ఏర్పాటు కు ముందు విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. ఈ కంపెనీ చేత ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితులు రాగానే నిర్ధారణకు వచ్చిన తర్వాతనే పనులు మొదలు పెట్టాలి. ఒకవైపు కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేస్తుంటే మరోవైపు పనులలో దూకుడు పెంచడం చేస్తున్నారు. ముఖ్యంగా 45 ఎకరాల భూమి కంపెనీ కోసం సేకరించారు. ఇందులో ఎక్కువ శాతం పేదలు ఎస్సీ ఎస్టీలే ఉన్నారు. తక్కువ ధర సేకరించి ఇటువంటి కంపెనీలు ఏర్పాటు చేయడం సరికాదు. వందలాదిమంది భూములు కోల్పోయి నేడు రోడ్డున పడ్డారు. సన్న చిన్న కారు రైతులకు ఉపాధి లేకుండా పోయింది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విత్తనాలు కంపెనీ సేకరించిన భూములను తిరిగి ఇవ్వాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నారు.



మరికల్ మండలం చిత్తనూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న జూరాల ఆర్గానిక్ ఫార్మ అండ్ ఇండస్ట్రీస్ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



బిక్షాటన చేస్తూ స్కూల్ స్వీపర్ల నిరసన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్లీపర్ల సమస్య పరిష్కరించాలని బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. 18 రోజులుగా స్కూల్ స్వీపర్ల సమస్యలు సమ్మె చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వ విధానానికి నిరసన గురువారం భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చినరాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ పరిష్కరించాలన్నారు. కనీస వేతనరూ. 27వేలివ్వాలని, రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్సిపరులని పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని వారు విమర్శించారు ప్రభుత్వం తలకి స్వీపర్ల సమస్య పరిష్కారం అయ్యేదాకా ఆందోళనలో నిర్వహిస్తామని ప్రభుత్వం అన్ని రంగాలలో కనీస వేతనాలు అమలు చేస్తుందన్నారు. స్కూల్ స్లీపర్లకి 1623 రూపాయలు4000 రూపాయలు చెల్లిస్తూ మానసిక వేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని వారు ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అన్యాయమే తెలంగాణలో కూడా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యదీసుకుని స్వీపర్ల కనీసం కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాలరాజు ఆంజనేయులు గౌడ్ జయమ్మ రామేశ్వరమ్మ వెంకటమ్మ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు వెంకటయ్య రామస్వామి కృష్ణయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ హక్కు

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



దేశంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన పేటెంట్ హక్కు కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పార్టీ అధికార ప్రతినిధి జైహింద్ అక్తర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశంలో పేదలకు రైతులకు ఉచిత విద్యుత్తు అనే పదాన్ని ముందుకు తెచ్చి వారికి ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనిని వారు గుర్తు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ఈ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ధర్నాల పేరుతో కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తుందని వారు ఆరోపించారు. ఎక్కడ ఏ రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నారు నిరూపిస్తే కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో రాజకీయాలు చేయదు అని వారు అన్నారు. రేవంత్ రెడ్డి మూడు ఎకరాలు గల రైతులు 95 శాతం మంది ఉన్నారని వారికి నాణ్యమైన కరెంటు 9 గంటలు ఇస్తే సరిపోతుందని చెప్పారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని వారు గుర్తు చేశారు. ప్రైవేటు కంపెనీలతో ఎక్కువ రేటుకు కరెంటు కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ధర్నాలు చేయడానికి టీఆర్ఎస్ నాయకులు ఇప్పటినుంచి ప్రిపేర్ అవుతున్నారని వారు తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 9 సంవత్సరాలుగా ముస్లిం పేదల నుండి దరఖాస్తులు తీసుకోవడమే తప్ప ఏ ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని వారు అన్నారు. ఈ పట్టణంలో షాదీ కానాలను పట్టణానికి దూరంగా కరబుస్థానాలు దగ్గర నిర్మించడానికి టిఆర్ఎస్ మంత్రి వెనకనుంచి ముస్లింలను రెచ్చగొడుతున్నారని వారి మధ్య చిచ్చుపెట్టి తగాదాలకు కారణం అవుతున్నారని వారు అన్నారు. వక్ఫ్ ఆస్తులపై న్యాయవ్యవస్థ నిఘా లేకపోవడంతో పార్టీ నాయకులే అక్రమాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. మోటార్ లైన్లో ఉన్న డబ్బాలు షాపుల ద్వారా వచ్చిన కిరాయి పేద ముస్లింలకు అందించవలసిన నాయకులు వేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిరాజ్ కాద్రి మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్య అభివృద్ధి కోసమే విద్యార్థులకు నగదు పారితోషకం : సీపీఐ(ఎం)



మిడ్జిల్ : అమరజీవి అరుణ జ్ఞాపకార్థకంగా పేద విద్యార్థుల విద్య అభివృద్ధి కోసమే విద్యార్థులకు పై చదువులు చదువుకోవడానికి విద్యార్థులకు పారి తోషికం అందిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు తెలిపారు. పాలమూరు జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలలో చదువుకున్న విద్యార్థులతో పాటు మిడ్జిల్ మండలంలోని బోయినపల్లి ,మిడ్జిల్, అయ్య వారిపల్లి, కస్తూర్బా, , వస్పుల , జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 16 మంది విద్యార్థులకు పారితోషకాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపా ధ్యాయులతో కలిసి అందజేశారు. వాడియాల గ్రామానికి చెందిన నిహారిక పదో తరగతిలో 9.5 అపరంజి 8.5 ఇంటర్మీడియట్ లో నందిని 1000, మార్కులకు 957, ఆనెగండ్ల అరుణ్ కుమార్‌కు 489 మార్కులు సాధించి నందుకు పార్ధసాఖాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఐద్వారాష్ట ఉపాధ్యక్షురాలు హైమావతి, రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఖిల్లా గోపాల్, యూటీఎఫ్ అధ్యక్షులు నరసింహులు, దీప్లా నాయక్, తెలుగు సత్తయ్య, కుటుంబ సభ్యులు సృజన్ చక్రవర్తి, డాక్టర్ సుదీప్తి, అరుణ ,రవీందర్, మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : సీపీఐ(ఎం) పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యురాలు, ఐద్వా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ మూడొ వర్ధంతిని మహబూబ్ నగర్, డబుల్ బెడ్ రూమ్స్, క్రిస్టియన్ పల్లి లో ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా అధ్యక్షురాలు అనురాధ ఆధ్వర్యంలోనిర్వహించారు. భాగంగా అరుణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, శంషాద్, ఫర్జాన, తేజస్విని, వైష్ణవి, సుల్తాన్, పాల్గొన్నారు

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి



హన్వాడ : రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం పిలుపు మేరకు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు ఫతేపురం వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గా 18 ఏళ్లుగా పనిచేస్తున్నామని ఇప్పటికీ సరైన వేతనాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీ మేరకు జీతభత్యాలు పెంచి పిల్ల చెట్ల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఇది రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యని దీని త్వరలో ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంతా ప్లాస్టిక్...

- కుంటుబడుతున్న కులవృత్తులు
- కాడెద్దుల కనుమరుగు
- యంత్రాలతో సేద్యం



బాలానగర్ : దేశంలో .రాష్ట్రంలో అంతా ప్లాస్టిక్ మహిమ కావడంతో ప్లాస్టిక్ చెత్తాచెదారంతో యతెచ్చాగా పొలాలలో మురికి కాలువలో పడేస్తుంటారు. ఎటు చూసినా ప్లాస్టిక్ మహిమనే కనిపిస్తుంది ప్లాస్టిక్ బిందెలు .ప్లాస్టిక్ కవర్లు .ప్లాస్టిక్ చెప్పులు . ప్లాస్టిక్పి దుస్తులుక్ వస్తువులు ఎక్కువగా కనబడుతున్నాయి. కులవృత్తులు కుంటుపడుతున్నాయి దేశమంతట ఎరుకలి తట్టా బుట్టలు అల్లేవారు కుమ్మరులు కుండలు చేసేవారు వడ్రంగి తలుపులు కిటికీలు చేసుకొని జీవనం గడిపేవారు నేడు ప్లాస్టిక్ వస్తువులు రావడంతో కులవృత్తులు కుటుబడిపోతున్నాయి. శుభకార్యాలకు. అశుభ కార్యాలకు మాత్రమే కుండలను వాడుతున్నారు. కాడెద్దులు లేకపోవడంతో యంత్రాలతోనే సేద్యం రైతన్నలు చేస్తున్నారు.

కల్వకుర్తి డిఎస్పీగా శంకరయ్య

కల్వకుర్తి టౌన్ : అసెంబ్లీ ఎన్నికలకు మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉండడంతో వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం లభిస్తుంది. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గంలో పలువురు అధికారులు బదిలీ అయ్యారు. కల్వకుర్తి డిఎస్పీగా పనిచేస్తున్న గిరిబాబు దేవరకొండ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డిఎస్పీగా శంకరయ్యను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈరోజు రేపు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పే వరకు వదిలే ప్రసక్తి లేదు

- విద్యుత్ భవన్ వద్ద నిరసనలో మంత్రి శ్రీనివాస్ గౌడ్
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. స్వదేశంలో విమర్శిస్తే ప్రజలకు తెలుస్తుంది అనే భయంతో అమెరికాలో రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని విద్యుత్ వ్యతిరేక వ్యాఖ్యలతో బయట పెట్టుకున్నాడని మంత్రి దుయ్యబట్టారు. తక్షణమే రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పకుంటే వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రైతులను అవమానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవహార శైలికి నిరసనగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ లో ఉన్న విద్యుత్ భవన్ ఎదుట గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు నిరసన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి తీరును మంత్రి దుయ్యబట్టారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ వల్ల రైతుకు ఎన్నడు ప్రయోజనం చేకూరలేదని.. వారి పాలనలో కరెంటు లేక రైతు ఆగమయిండని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పగటిపూట మూడు గంటలు రాత్రిపూట మూడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చి అన్నదాత ఆగమయ్యేలా చేశారని విమర్శించారు. మళ్లీ 3 గంటల కరెంటుతో రైతును ఆగం చేయాలని రేవంత్ కుట్ర చేస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, రైతుబంధు సమితి పట్టణ అధ్యక్షుడు గోనెల రాములు, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్లో ముందు గ్రామపంచాయతీలలో, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను టీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేవతి సత్యం మండల నాయకులు లక్ష్మయ్య జంబులయ్య రైతు సమితి మండల అధ్యక్షులు రాజు యాదవ్ మాజీ సర్పంచ్ చెన్నయ్య పలువురు పాల్గొన్నారు.

బాలానగర్ : రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదని చెప్పటంతో కేటీఆర్ .లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాలానగర్ 132/11 కెవి సబ్ స్టేషన్ ముందు మండల టిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అని నినాదాలు చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు రైతుల కోసం నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకుంటుంటే రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ అయితే సరిపోతుందని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా చేపట్టారు. అనంతరం జడ్చర్ల సింగల్ గడ్డ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి సమయం సమన్వయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి సుప్ప ప్రకాష సర్పంచ్ గోపీనాయక్ కిషన్ నాయక్ తోపాటు వివిధ గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల శ్రేయస్సు కోసం కెసిఆర్ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ మొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై గురు వారం మిడ్జిల్ మండలకేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ఊరితీసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బరిగెల సుదర్శన్,జెడ్పీటీసీ శశిరేఖ బాలు మండల అధ్యక్షుడు పాండుయాదవ్ సర్పంచ్ ల సంఘంఅధ్యక్షుడు జంగారెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనువాస్ గౌడ్ సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి,సంయుక్తరాణిజైపాల్ రెడ్డి నారాయణ్ రెడ్డి,రాధిక ప్రతాప్ రెడ్డి ,మంగమ్మ శ్రీనువాసులు జిల్లానాయకులుసుధా బాల్ రెడ్డి,శ్రీనివాస్ గుప్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్. విరారెడ్డి నాయకులు సుకుమార్, దానియేలు. బంగారు, వెంకటయ్య, లక్ష్మణ్పవర్, విజయ్నాయక్, రాఘవెందర్, నరేష్, రవీందర్, రామకృష్ణ, నాగయ్య వెంకటయ్య ,రమేష్, మల్లేష్, రవీంద్రా,బుచ్చయ్య, జంగయ్య,సైదులు,మహేష్, ప్రశాంత్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను టీఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షులు నర్సిములు,జడ్పీటీసీ మోహన్ నాయక్,వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, సర్పంచ్ లసంగం అధ్యక్షులు బచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి నరహరి రమేష్ నాయక్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్ రచమల్ల యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజునాయక్,వైస్ చైర్మన్ నరాంరెడ్డి,డైరెక్టర్ తిరుపతి,ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్,కేసీఆర్ సేవాదళం అధ్యక్షులు శ్రీనివాస్ సత్తయ్య, బిచ్చునాయక్,నరేందర్ రెడ్డి, బిమాగాళ్ల నర్సిములు, బైండ్ల నర్సింహ ముస్తాఫ్హా, హనుమంతు,శ్రీకృష్ణ, రాములు రఘు,యాదయ్య,నవీన్ పాల్గొన్నారు.





రాజు గౌడ్ కు ఘన నివాళి

కొల్లాపూర్ రూరల్ : నార్లపూర్ గ్రామంలో జూపల్లి అనుచరుడు రామన్ గౌడ్ గారి అన్న కుమారుడు రాజు గౌడ్ బుధవారం మరణించారు. నార్లపూర్ గ్రామంలో మాజీ మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారి అనుచరులు రాజు గౌడ్‌కు పూలమాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి రఘుపతిరావు , సింగిల్ విండో డైరెక్టర్ వసుపుల నరసింహ, ముక్కిడిగుండం శారదా లోకేష్ తదితరులు ఉన్నారు.

ఎండి ఖలీల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొల్లాపూర్ రూరల్ : నియోజకవర్గంలోని ఏల్లూరు గ్రామానికి చెందిన ఎండి ఖలీల్ గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్ రావు తెలుసుకున్నారు. అనంతరం ఖలీల్ కుటుంబానికి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టపాగా చిన్న రాము ,ఎల్లూరు గ్రామ గోపి , ఇతరులు, చింతలపల్లి జగదీశ్వర్ రావు గారి ముఖ్య అనుచరులు చేతులు మీదుగా వారి కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందించారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



హన్వాడ : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనికారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు దర్పల్లి బాలకిష్టయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. ఎంపిటిఓ కార్యాలయం దగ్గర 8వ రోజు కొనసాగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మె మాట్లాడారు. కార్యక్రమంలో భీమయ్య, శ్రీను, రంగయ్య రాములు, గంగపురి వెంకటస్వామి, నరేష్, హనుమంతు, వెంకట్ రాములు, కృష్ణారెడ్డి, వెంకటయ్య, పుల్లయ్య లింగయ్య,బాలమ్మ ,బుచ్చమ్మ,లక్ష్మమ్మ పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరింది ఈ కార్యక్రమానికి బీజేపీ కాంగ్రెస్ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి, బీజేపీ నాయకులు డాక్టర్ వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు యాదిరెడ్డి కృష్ణయ్య మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య ఐఎఫ్ టి యు నాయకులు వెంకటేష్ గ్రామ పంచాయతీ కార్మికులు బాలకృష్ణ పాల్గొన్నారు.

మిడ్జిల్ : గ్రామపంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భాగీ కృష్ణయ్య, వెంకటయ్య ,శేఖర్ రెడ్డి జంగయ్య, ఎర్ర చిన్నయ్య వెంకటయ్య, రాములు, శ్రీనివాస్, రాములమ్మ, తిరుపతమ్మ, ఎల్లమ్మ, లక్ష్మమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులకు సొంత భవనం నిర్మించాలి

నవతెలంగాణ- మిడ్జిల్



హాస్టల్ విద్యార్థులకు సంత భవనాలు నిర్మించాలని అద్దె భవనాలు విద్యార్థులు ఎంతో ఇబ్బందుల గురవుతున్నారని పాలకులు మాత్రం సొంత భవనాలు నిర్మించకుండా పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పరశురాములు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మిడ్జిల్ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు తక్షణమే సొంత భవనం నిర్మించాలని, తక్షణమే వాచ్‌మేన్‌ని కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ వసతి గృహాలలో , పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు పెటట్టెలు ప్లేట్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భవనంలో విద్యార్థులకు ఎంతో ఇబ్బందులు ఉన్నాయని వర్షం పడితే బురదలోనే విద్యార్థులు భోంచేస్తున్నారని తెలిపారు. అధ్యయపాలెంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రాజు రెడ్డికి అందజేశారు. . ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదివిష్ణు, జిల్లా నాయకులు నాగరాజు, మిడ్జిల్ మండల అధ్యక్షులు జంగయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
ADDL.SENIOR CIVIL JUDGE
AT MAHABUBNAGAR.
I.A.No. 64 of 2022
in
O.S.No. 288 of 2012

Between:
Erukali Venkatamma (Died) Per L.Rs
Plaintiff No.2
....Petitioners/Plaintiffs
And
Erukali Chennaiah.and others
....Respondents/Defendants

TO,
1.E.Balamani W/o Venkataiah,age major,r/o Gopalpur vg., of Jadcherla Mandal,Mahabubnagar District
2.E.Narsimulu S/o late E.Chennaiah,age major,r/o B.C.Colony,Thimashanpally,Mahabubnagar Mandal
...Proposed defendants 5&6

NOTICE

Whereas the above named petitioner has filed the above petitio against you and another for bringing you as legal representatives of deceased Erukali Chennaiah,S/o Erukali Yellaiah as defendants 5 & 6 in the main suit and the said petition I.A.No.64 of 2022 is posted on 21-07-2023 for your appearance at 10.30 A.M.,before the said Hon'ble Court.Therefore you are hereby directed to appear before the said court on the said date and time in person or through counsel to give answer to all questions and issues arise there from.Otherwise,matter will be decided as ex-parte in your absence.

//By order of this court//
A.Srinivasa Chary,
Advocate,
H.NO.1-7-94/17,
Vivekanandanagar
Mahabubnagar



మహిళా డాక్టర్‌కు న్యాయం చేసే వరకు పోరాటం

నవ తెలంగాణ వనపర్తి : తన భర్త నుంచి న్యాయం కావాలని కోరుతూ మౌన పోరాటానికి దిగిన మహిళా డాక్టర్ లక్ష్మి కుమారికి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మి తెలిపారు. తన భర్త బలవంతంగా విడాకులు ఇవ్వడంతోపాటు తన కష్టార్జితాన్ని లాగేసుక్కొని తనను రోడ్డు పాలు చేశారంటూ డాక్టర్ లక్ష్మి కుమారి చేపట్టిన మౌన పోరాటం గురువారానికి 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు గురువారం మహిళా డాక్టర్‌కు అండగా నిలిచి మహిళలతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భం గా లక్ష్మి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. నేటి సమాజంలో ఉన్నత వ్యవస్థలో కూడా మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అందుకు ఉదాహరణగా డాక్టర్ లక్ష్మికుమారి మౌన పోరాటమే నిదర్శనమన్నారు. డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మి కుమారిని సొంత క్లినిక్‌లో విధులు నిర్వహించకుండా ఆమె భర్త డాక్టర్ ప్రమోద్‌కుమార్ అడ్డుపడటం ఆయన అరాచకానికి పరాకాష్ట అన్నారు. క్లినిక్ సెంటరును మూసివేసి షట్టర్లకు తాళం వేసుకొని డాక్టర్ లక్ష్మి కుమారిని లోపలికి వెళ్లకుండా అడ్డుపడుతున్నారని చెప్పారు. పురుషాధిక్య సమాజంలో డాక్టర్లకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఘాటుగా విమర్శించారు. డాక్టర్ లక్ష్మి కుమారికి న్యాయం చేసే వరకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, జిల్లా నాయకులు రేణుక, లక్ష్మి, శ్యామల, కవిత, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు ఆమెకు మద్దతు తెలిపారు.

21 నుంచి సీపీఎం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు

వనపర్తి : ఈ నెల 21 నుంచి 3రోజుల పాటు పార్టీ కార్యకర్తలకు జిల్లాస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, పూర్తి కాలం కార్యకర్తలు, శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా తరగతులను స్థానిక దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా తరగతులకు హాజరయ్యే కార్యకర్తలు తగు ఏర్పాట్లు చేసుకొని రావాలన్నారు. వర్తమాన రాజకీయాంశాలపై రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, శాస్త్రీయ ఆలోచన అంశంపై కామ్రేడ్ రమేష్‌లు మొదటి రోజు బోధిస్తారన్నారు. రెండో రోజు మతం, మతోన్మాదం అంశంపై బండారు రవి, దోపిడీ, దోపిడీ పద్ధతులు మోడీ జమాన ఆర్థిక విధానాలు అంశంపై కామ్రేడ్ అబ్బాస్ బోధిస్తారని తెలిపారు. మూడో రోజు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అంశంపై కామ్రేడ్ టి.సాగర్, పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం అంశంపై కామ్రేడ్ వీరయ్య, పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ కర్తవ్యాలపై యం.డి.జబ్బార్‌లు బోధిస్తారని పేర్కొన్నారు. 21వ తేదీన ఉదయం 10గంటలకు క్లాసులు ప్రారంభమవు తాయని, అందరూ సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

అరుణ ఆశయాలను కొనసాగిస్తాం : ఐద్వా



వనపర్తి : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఉమ్మడి జిల్లా మాజీ నాయకురాలు అరుణ ఆశయాలను కొనసాగిస్తామని ఐద్వా వనపర్తి జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో అరుణ మూడవ వర్ధంతి వేడుకలను స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. అరుణ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, జిల్లా కమిటీ సభ్యులు రేణుక, శ్యామల, లక్ష్మి , పూల లక్ష్మి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన రూ.2వేలు విడుదల చేయాలి : సీఐటీయూ



కొత్తకోట : రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ గత 2022 మార్చి 15న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మధ్యాహ్నం భోజనం కార్మికులకు 2వేల రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ నేటికీ 18 నెలలు కావస్తున్న ఇప్పటికీ వేతనాల జీవో అమలు కావడం లేదు. జీవోను విడుదల చేయకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్లో కొనసాగుతున్న మధ్యాహ్నం భోజనం కార్మికుల దగ్గరకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ విధంగా ధరలు పెరగడంతో మధ్యాహ్నం భోజనం కార్మికులు అప్పుల పాలవుతూ వీధిన పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 2వేల రూపాయలు వెంటనే జీవోను విడుదల చేసి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు. కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వమే కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మెనుకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20 నుండి కొత్త మెనూ పెట్టాలని హుకుం జారీ చేసిందన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్టుగా ప్రభుత్వమే మధ్యాహ్నం భోజనం కార్మికులకు గుడ్లను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎల్లమ్మ, నందిని, సైదమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

రేవల్లి : రేవల్లి మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి చేతుల మీదుగా జూలై 16న జరగబోయే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జులై 16న సాయంత్రం 5గంటలకు వనపర్తి రాజీవ్‌చౌక్ బస్సుయాత్ర చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సీపీఎస్ బాధితులు, ఓపీఎస్ ఉద్యోగులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కోశాధికారి సాయిచందర్ రెడ్డి, జిల్లా బాధితులు శేఖర్‌రావు, సురేష్, కురుమన్న, శ్రీను, మధు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

20న సభను విజయవంతం చేయండి

వనపర్తి రూరల్ : పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా కొల్లాపూర్‌లో ఈనెల 20న భారీసభ నిర్వహిస్తున్నారని, ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఏఐసీసీ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జి.చిన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దమందడి : పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో వడ్డే వెంకటమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించిన విషయం గ్రామ టీఎమ్ఆర్ నాయకులు ఎంపీపీ మేఘారెడ్డి గురువారం ఉదయం వడ్డే వెంకటమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.5వేలు సహాయం టీఎంఆర్ యువసేన తరుపున అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.రమేష్, ఉప సర్పంచ్ సి.ఆంజనేయులు, సింగల్ విండో డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, బాలు, తిరుపాల్, వడ్డే గంగపురి, ఉద్య నాయక్, పాండు నాయక్, లక్ష్మణ్ నాయక్, వడ్డే మొగులయ్య వడ్డే మనోహర్, వడ్డే వెంకటేష్, వడ్డే నాగరాజు, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో గురువారం తెలంగాణ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రామ్‌సింగ్ నాయక్, నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రే, అమరచింత టౌన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ప్రకాష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

21 వార్డులో టబీఆర్ఎస్ ప్రచారం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 21వ వార్డు నందిమల్లగడ్డ మేష్యు తాండ హరిజనవాడలలో గురువారం విలేకరుల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వం చేపట్టినటువంటి చేసినటువంటి పథకాలను పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ ఇంచార్జ్ అరుణ్, ప్రకాష్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కంచరవి, గంధం శరవంద, బండారి కృష్ణ, నందిమల్ల శ్యామ్, స్టార్ రహీం, పాకనాటి కృష్ణ, గోపాల్ యాదవ్, గులాం ఖాదర్, ఇమ్రాన్ ఖాన్, గంధం విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పురంజ్యోతి, మాజీ కౌన్సిలర్ చీర్ల కేశవులు కుమార్, సునీల్, వాల్మీకి మహేష్, రామకృష్ణ, మహిళ నాయకురాలు నాగనమోని పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు

వనపర్తి : గ్రామ పంచాయతీల్లో పనిచేసే సిబ్బంది అందరినీ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలనిసీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జూలై 6 నుంచి చేపట్టిన సమ్మె గురువారానికి 8వ రోజుకు చేరుకుంది. వనపర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. అలాగే ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం గ్రామ పంచాయతీ దగ్గర ధర్నా చేసి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఇది రాష్ట్ర వ్యాప్త సమ్మె అని, గ్రామ పంచాయతీలో పని చేసే ప్రతి ఒక్కరూ సమ్మె కొనసాగించాలని సూచించారు. అందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు నియమించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని 5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. 8గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. వారాంతపు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలన్నారు. ట్రాక్టర్స్ డ్రైవర్‌కు పంచాయితీల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్



కోర్టులను రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జులై 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. తక్షణమే ప్రభుత్వం మొద్దునిద్రను వీడి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాలలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు వెంకటేష్, లక్ష్మి నారాయణ, కే.ఆంజనేయులు, పి.కృష్ణ, శ్రీను, వెంకటేష్, సీఐటీయూ జిల్లా నాయకులు నందిమల్ల రాములు, రామచంద్రయ్య, శీను, హనుమంతు, సతీష్, చంద్రయ్య, గుండమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

పాన్‌గల్ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు జేఏసీ నాయకులు సూర్యవంశం రాము అధ్యక్షత వహించగా, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్, బీఎస్పీ జిల్లా కోశాధికారి కేశపాగ వెంకటేష్‌లు మద్దతు ఇచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గోపాల్ ప్రకాష్, జేఏసీ నాయకులు సుబ్బయ్య శివ, పెంటయ్య, నాగన్న చంద్రశేఖర్, ఆదిస్వామి, రంగస్వామి, భీష్మ, సుగ్రీవుడు, బాలస్వామి, వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రేవల్లి : మండల కేంద్రంలో జీపీ కార్మికుల 8వ రోజు సమ్మె కొనసాగిస్తున్న సందర్భంగా బీఎస్పీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె మహేష్ సమ్మెలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కేసీఆర్ పరిపాలన రోజురోజుకు అధ్వానంగా తయారయిందన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికుల కష్టాలు కంటికి కనిపించడం లేదా, రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన కాదని కేవలం కుటుంబ పాలనగా మారిందని, కేసీఆర్ కుటుంబం 'నీళ్లనిధులు నియామకాలు" పేరుతో వేలకోట్లు తిన్నది సరిపోలేదని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయకుండా, కార్మికుల పేరు మీద ప్రభుత్వం దోచుకోవడం మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేవల్లి మండల అధ్యక్షుడు బంకల అజయ్, ఉపాధ్యక్షుడు మధు, కార్యదర్శులు రాఘవేందర్, పూర్ణ కంటి దేవేందర్, సైదులు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె గురువారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మద్దతు ఇస్తూ మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు తమ హక్కుల కొరకై పోరాటం చేస్తుంటే రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో కార్మికులు బాలన్న, బుజ్జన్న, సహదేవుడు, ఉషన్న, శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

• నిరసనగా కానాయపల్లి సబ్‌స్టేషన్ వద్ద ధర్నా

కొత్తకోట : తెలంగాణ రైతాంగానికి 24గంటల కరెంటు అవసరం లేదని, 3గంటల కరెంటు చాలని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున కానాయపల్లి సబ్ స్టేషన్ వద్ద రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలు గంటపాటు ధర్నా నిర్వహించి రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, ఉద్యమకారుడు పామాపూరం గులాబీ గోవింద్ పాల్గొని వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా ఉంటూ రైతులకు 24గంటల కరెంటు, ఎకరాకు 5వేల పంట పెట్టుబడి అందిస్తూ మరోవైపు 5లక్షల రైతుబీమా అందిస్తూ సుపరిపాలన కొనసాగిస్తుంటే కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా రైతుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడి రైతు వ్యతిరేక పాలసీని వ్యక్తం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ వక్రీకరించిందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన మాట్లాడిన రైతు వ్యతిరేక మాటలు వీడియోతో సహా బయటికి వచ్చిందని కాంగ్రెస్‌లో ఉన్న గ్రూప్ తగాదాల ద్వారా వచ్చిన ఆ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించి రేవంత్ రెడ్డిని నిలదీయాలని అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి అమెరికాలో చేసినటువంటి వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, జిల్లా విద్యార్థి భాగం నాయకులు శ్రీనుజీ, ఉద్యమకారుడు శేఖర్ గౌడ్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అల్లా భాష, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా మైనోద్దీన్, సంధ్య చింతలపల్లి రవీందర్ రెడ్డి,



కో-ఆప్షన్ సభ్యులు వసీంఖాన్, మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ లాలూ, బీఆర్ఎస్ నేతలు కిరణ్‌మాదిగ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ చింటూ, సాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు వికాస్, తాహెర్ బాబా, రవికుమార్, హోటల్ రాజు, హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారమిస్తే 24 గంటల కరెంట్ కట్‌చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తారని వనపర్తి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. 24గంటల ఉచిత విద్యుత్తు పథకంపై వ్యంగంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వనపర్తి పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షులు మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరు : ఉచిత విద్యుత్తుపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుభాష్‌చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్ర స్వామి, నాయకులు గౌని బుచ్చారెడ్డి తదితరులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్లారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.ముస్తాక్, నాయకులు బలరాం నాయుడు, భారతి, కిషోర్, వేణుగోపాల్, రాజశేఖర్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు సమీపంలోని మూలమల్ల రోడ్డులో గల సబ్‌స్టేషన్ దగ్గర గురువారం మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం బబ్‌స్టేషన్ నందు కమిటీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిలపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, కౌన్సిలర్లు పోశన్న, చెన్నయ్య, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, పీఏసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీ కాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కరే శ్రీను, మొగిలి శ్రీధర్ గౌడ్, మాసన్న, జగదీశ్వర్ గౌడ్, ఆనంద్, దండుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు 3గంటలే కరెంటు సరిపోతుందని మాట్లాడడంపై నిరసనగా వీపనగండ్ల సబ్‌స్టేషన్ ముందు బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కమలేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సంపత్‌రావుపల్లి సర్పంచ్ రామేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య, భాస్కర్ నాయక్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, పార్టీ నాయకులు మల్లయ్య యాదవ్, రజాక్ కర్ణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, మహేష్ రెడ్డి శేఖర్ గౌడ్, కురుమయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో రైతుల్ని దగా చేసిన ప్రభుత్వం

కొత్తకోట : రైతుల పంట రుణాలు మాఫీ చేయకపోవ డంతో పెట్టుబడికి వచ్చే రైతుబంధు డబ్బులు వడ్డీ కిందికే బ్యాంకుల్లో జమ చేస్తూ రుణమాఫీ పేరుతో కేసీఆర్ రైతులని నిట్ట నిలువునా దగా చేస్తున్నాడని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయగా డబ్బులు తీయడానికి వీలు లేకుండా బ్యాంక్ అకౌంట్‌లను హోల్డ్‌లో ఉంచడానికి నిరసనగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొత్తకోట ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశా రు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి పి.మోహన్ రెడ్డి, జెసిపి రాములు సాగర్, జెకె.ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాఘవరెడ్డి, ఉదయ్ కుమార్ గౌడ్, శివకుమాం రెడ్డి, పెంటన్న ముదిరాజ్. రామకృష్ణ యాదవ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలోని వివిధ బ్యాంకులకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ కిషన్ మండల కమిటీల ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లకు రైతు సమస్యలపై బ్యాంక్ మేనేజర్లకు గురువారం వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఆత్మకూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ నందు కాంగ్రెస్ పార్టీ కిషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని యూనియన్ బ్యాంకు నందు



రైతులకు రైతుబంధు సకాలంలో చెల్లించాలని మేనేజర్‌కు మండల కిసాన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ కిసాన్ కమిటీ సభ్యులు వినయ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ శ్రీనివాసులు, లోకారెడ్డి, శ్రీనివాసులు, రాములు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : రైతులకు పంట రుణాలు, రైతుబంధు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఐఓబీ బ్యాంక్ ముందు కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు వంగల వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్‌లు మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐఓబీ బ్యాంక్ మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, నాయకులు ఆంజనేయులు, సాయిబాబు, కర్ణిక ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు

పెద్దమందడి : పెద్దమందడి మండలం పరిధిలోని అమ్మపల్లి, అమ్మపల్లి తండాలు, కావలి గుడిసెలు, మద్దిగట్ల, అల్వాల, చిన్నమందడి, దొడగుంటపల్లి గ్రామాలలో గురువారం మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడి వలె పనిచేయాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో కూడా వస్తాయని వారు ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న, పెద్దమందడి బ్లాక్ ప్రెసిడెంట్ పర్వతాలు, వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు రోహిత్, మోజర్ల మాజీ సర్పంచ్ మన్యం, చిన్నపాగ రాములు, వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ , రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ని ఓర్వలేకే రైతన్నలపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా చేశారని, వరంగల్ లో నిర్వహించిన సభకు రైఫిల్ తో వెళ్లి అక్కడి ప్రజలను గందరగోళానికి గురి చేశారని, కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి వైఖరి పట్ల పార్టీ సీనియర్ నాయకులు కలిసి రావడం లేదని ఎద్దేవా చేశారు. రైతులకు రైతు బీమా ఎందుకని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనడం వాళ్ళ మొండితనానికి నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వస్తున్న రైతు బంధును ప్రభుత్వానికి వాపసు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. నక్క జిత్తుల రేవంత్ రెడ్డి నిన్ను నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పక్షాననే రాష్ట్ర ప్రజలు ఉన్నారని గుర్తించుకోవాలన్నారు. మహారాష్ట్ర పర్యటనకు వెళ్ళిన సీఎం కేసీఆర్ కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టి, దేశ్ కి నేత కేసీఆర్ అంటూ ప్రజలు హక్కును చేర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కెసిఆర్, కేటీఆర్ ఉన్నంత వరకు తెలంగాణలో వారికి ఎవరు పోటీలేరని, ప్రజలకు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పై ప్రజలే వారికి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మైనారిటీ నాయకులు అమినోదిన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జటప్రోలు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కలెక్టర్ పి, ఉదయ్ కుమార్

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండల పరిధిలోని జటప్రోల్ గ్రామలో కృష్ణ నదిలో కత్వా వాటర్ ఫాల్స్ ను గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కలెక్టర్ పి,ఉదయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కత్వా వాటర్ ఫాల్స్ పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలని, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస గౌడ్ కి ప్రతిపాదనలు పంపామని అధికారులను ఆదేశించారు,కత్వా వాటర్ ఫాల్స్ వరకు రోడ్డు ఏర్పాటు చేసి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పెంట్లవెల్లి తహసీల్దార్ దామోదర్, జటప్రోలు గ్రామ సర్పంచ్ కాజా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

మహిళ నిరక్షరాసులకు చదువుపై శిక్షణ

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న మండల మహిళా సమాఖ్యలో కార్యాలయంలో గురువారం మండలంలో వున్న గ్రామ సంఘాల వివోఏలకు అడల్ట్ ఎడ్యుకేషన్ మహిళా నిరక్షరాసులకు చదువు నేర్పడం గురించి "ఎలా చదువుకోవాలి" అనే దానిపైన శిక్షణ శిక్షణ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్ నుమాన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీహరి మండల సమైక్య కోశాధికారి మారు సీసీలు యాదమ్మ నాగరాజు మంగమ్మ వెంకటేశ్వరమ్మ తిరుపతమ్మ పాల్గొన్నారు.

వయోజన విద్యా అక్షరాసత పై అవగాహన

వంగూరు : మండల మహిళా సమైక్య వంగూరు నందు వివో ఏ లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఎం నర్సింలు పాల్గొని అవగాహన కల్పించారు. వయోజన విద్యను వివోఏల ద్వారా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి అందించే విధంగా చూడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం చంద్రయ్య సీసీరు సువర్ణ నిర్మల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాచూర్ సోలార్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి..

నవ తెలంగాణ- వెల్దండ

రాచూరు గ్రామ శివారులో నిర్మించిన అజూర్ సోలార్ కంపెనీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ఎంపీటీసీ సభ్యుడు గుత్తి వెంకటయ్య గ్రామ టిఆర్ఎస్ నాయకులు పర్వతాలు తదితరులు కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి గ్రామ పంచాయతీ టాక్స్ చెల్లించకుండా , గ్రామపంచాయతీ నోటీసులను లెక్క చేయకుండా సోలార్ ద్వారా వ్యాపారం చేస్తున్న కంపెనీపై డివిల్పిఓ సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నోటీసులకు సైతం స్పందించకుండా వ్యాపారం చేస్తున్న వారిని గత పరంగా గ్రామపంచాయతీకి చెల్లించే టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారి కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐ సోమనరసయ్యకు సన్మానం

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ సీఐగా బాధ్యతలు చేపట్టిన సోమ నరసయ్యను గురువారం మండల ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య , రాములు , నాయకులు జైపాల్ నాయక్ , గోపాల్ నాయక్ , పర్వతాలు ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పత్య నాయక్ , దశరతం , ఉపసర్పంచ్ నరసింహ , రవి కుమార్ సత్యనారాయణ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని ఈ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ లోని తన క్యాంపస్ కార్యాలయంలో పెద్దకొత్తపల్లి మండలం నక్కలపల్లి గ్రామం లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పార్టీలోనికి సాదరంగా అవమానిస్తూ వారికి గులాబీ కండువా కప్పారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, నక్కలపల్లి గ్రామ సర్పంచ్ పోలు రాధికా సుగుణ రెడ్డి, కొమ్మూరి సుధాకర్ రెడ్డి, కొమ్మూరి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మొట్టె కిష్టయ్య, కార్యకర్తలు సి శ్రీనివాసులు, కే మల్లేష్, కే వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా మారిన వెల్టూర్- కంసానిపల్లి లింక్ రోడ్డు

నవతెలంగాణ : ఉప్పునుంతల



ఉప్పునుంతల మండల పరిధిలో వెల్టూర్- కంసానిపల్లి రోడ్డుపై వెళ్తుంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో బురదలో జారి కింద పడిపోతామో తెలియని పరిస్థితి నెలకొంది. చుట్టుపక్కల ఆరు గ్రామాల ప్రజలు మండలానికి వివిధ పనులపై వెళ్లాలంటే ఇదే మార్గమని, లేదంటే అచ్చంపేట నుండి వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. దీని వల్ల 20 కి.మీ. దూరం ఎక్కువవుతుందన్నారు.పాలకులు మారిన రోడ్డు మాత్రం మారడం లేదు కనుక సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు బాగు చేయించాలని వివిధ గ్రామ ప్రజలు వాహనదారులు చుట్టూ పక్కల రైతులు కోరుకుంటున్నారు.

అట్ట హాసంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం

నవతెలంగాణ- కందనూలు

లయన్స్ క్లబ్ నాగర్ కర్నూల్ 33 వ అధ్యక్షుడు గా రామకృష్ణారెడ్డి మరియు వారి కార్యవర్గం చే వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు తిరుమల ఫంక్షన్ హాల్ లోప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కోటేశ్వర రావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేదవారికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని, అవగాహనా శిబిరాలు, రక్తదాన శిబిరాలు, మొక్కల సంరక్షణ విధిగా చేయాలని సూచించారు. అధ్యక్షునిగ రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి గా అమరేందర్ రెడ్డి, కోశాధికారి గా సాయి వీణ లతో పాటు మిగతా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమం లో అతిధిలు గా మరొక వైస్ గవర్నర్ మహేంద్రకుమార్ రెడ్డి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు, జోన్ చైర్మన్ గోవర్ధన్, హకీం విశ్వ ప్రసాద్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, ప్రేమకుమార్ రెడ్డి, ఆత్మరాం, సురేష్ జగ్గుని మరియు నాగర్ కర్నూల్ సభ్యులు, మహబూబ్నగర్, నారాయణపేట, అచంపేట్, హైదరాబాద్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి సహకారం అందించి సేవ కార్యక్రమాలు ఎక్కువ గా నిర్వహిస్తామని తెలిపారు.

ఎనిమిది రోజుకు చేరిన జీపీ సమ్మె

తెలకపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన సమ్మె గురువారం ఎనిమిది రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచుకుల్లా రాజేశ్వర్ రెడ్డి మండల కేంద్రానికి చేరుకుని సమ్మె దీక్షలు చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి 5000 రూపాయల వితరణ చేసినట్లు గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..

తరగతులు ఐదు గది ఒకటి..



నవతెలంగాణ అచ్చంపేట : ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నడుపుతున్నామని ఉపాధ్యాయులు ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి వాస్తవానికి చిత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని ఎద్దుమిట్ట తండా ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు 38 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. అదనపు గది లేకపోవడంతో ఒకే గదిలో ఐదు తరగతులు నిర్వహించడం ద్వారా తరగతుల సబ్జెక్టుల మాదిరిగా పద్యాలు చెప్పడంతో విద్యార్థులు గందరగోళంగా ఉంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంతో అదనపు గదులు టాయిలెట్లు మరుగుదొడ్లు వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది అధికారులు అంచనాలు సక్రమంగా రూపొందించకపోవడంతో ఇప్పటికీ అచ్చంపేట మండలంలో అదనము గదులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని సింగారం గ్రామంలో గత 20 ఏళ్ల క్రితం అదనపు గదులు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. నేటికీ పిల్లర్ల దశలోనే ఆగిపోయింది. అదేవిధంగా కన్యతండ ప్రభుత్వ పాఠశాలలో 26 మంది విద్యార్థులు 5 తరగతులలో చదువుకుంటున్నారు. ఇక్కడ కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అదనపు గదులు నిర్మాణం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.



'రేవంత్ రెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి'





అచ్చంపేట రూరల్ : రైతు వ్యతిరేక, రైతు సంక్షేమ పథకాలకు అడుగడుగునా అడ్డుపడుతూ, రైతు సంక్షేమ, అభివృద్ధి వ్యతిరేకి అయినా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మరియు కాంగ్రెస్ పార్టీని ఎన్నిసార్లు ఉరి తీసిన తప్పులేదని అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. రైతులకు ఉచిత కరెంటు వద్దని, మూడు గంటల విద్యుత్తు సరఫరా చేయాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం నాడు అచ్చంపేట పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు పాల్గొన్నారు. ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికలలో గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు టిఆర్ఎస్ పార్టీ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు కొలిజాల రమేష్ ప్రధాన కార్యదర్శి ముక్తాల వెంకటేష్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ రైతులుపాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బల్మూర్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ నుండి సబ్ స్టేషన్ వరకు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్లి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహారావు, జెడ్పిటిసి లక్ష్మీవెంకట్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య యాదవ్, సింగిల్ నాయకులు చంద్రమోహన్ యాదవ్ , చుక్కా రెడ్డి , సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు పడిగే శివశంకర్ , ఆప్షన్ ఎండి గౌస్, గోపాల్ నాయక్ మనోహర్,వేముల శంకర్, తిరుపతి రావు , నాగరాజు,అంజమ్మ , సహదేవ్ , రేవతి ,కృష్ణయ్య , అంకులయ్య, కాగుల మల్లయ్య , రుక్మా రెడ్డి ,బుచ్చన్న ,రామస్వామి గౌడ్ , వెంకటయ్య , రామకృష్ణ , యూత్ అధ్యక్షులు చందు , ఎండ్ సుల్తాన్ తిరుపతయ్య, టిఆర్ఎస్ పార్టీ సురేందర్, రేవల్లి జగదీష్ , నిరంజన్ తదితరులు ఉన్నారు.

వంగూరు: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రివర్యులు కేటీఆర్ అచ్చంపేట ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ గువ్వల బాలరాజు పిలుపు మేరకు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు 24గంటల కరెంట్ ఉచిత కరెంటు వద్దు 3 గంటలు ఇస్తే చాలు అని తెలంగాణా రైతాంగాన్ని అవమానించేలా,కించపరిచేలా మాట్లాడినందుకు నిరసనగా వంగూరు సబ్ స్టేషన్ దగ్గర వంగూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని ఉరి తీసి దహనం చేశారు. కార్యక్రమంలలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, లాలు యాదవ్ ,సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీద్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి , సర్పంచుల సంఘం అధ్యక్షులు అంజి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు తవిటి నాగేష్, కంకణాల నర్సిరెడ్డి, సర్పంచులు, లావణ్య ఎల్లగౌడ్,లక్ష్మణ్, తిరుపతయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు జంగయ్య ,సీనియర్ నాయకులు శ్రీపతిరావు , రాజు దొర ,రవి, మురళి, నిజాముద్దీన్ ,మల్లేష్, కర్నాకర్, సైదులు, శ్రీను,సాయన్న, అశోక్,శివ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : 24 గంటల విద్యుత్తు విషయంలో టీపీసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని మార్చాల సబ్ స్టేషన్ ఎదుట గురువారం అధికార పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. పట్టణంలోని 132/33 కెవి సబ్ స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ రామ్ రెడ్డికి వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వైసీపీ కొండూరు గోవర్ధన్, కౌన్సిలర్ భోజిరెడ్డి, మార్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దండ : రైతు వ్యతిరేకి మాటలు మాట్లాడుతున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదుట మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం టిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి సబ్ స్టేషన్ వరకు రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి సబ్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ దాహనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి విశితారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపతిరెడ్డి , టిఆర్ఎస్ మండల నాయకులు జైపాల్ నాయక్ , గోపాల్ నాయక్ , రైతు సమన్వయ సమితి చైర్మన్ భాస్కరరావు, ఎంపిటిసిలు జ్యోతి వెంకటయ్య, రాములు , సర్పంచులు కుమార్ నయక్ , ఉప సర్పంచ్ నరసింహ , తిరుమలరావు యువజన టిఆర్ఎస్ విభాగం అధ్యక్షులు యాదగిరి, రవి గౌడ్ , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడేరు. : రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అవసరం లేదన్న కాంగ్రెస్ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ కోడేరు మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదురుగా బి ఆర్ఎస్ శ్రేణుల ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కోడేరు మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదురుగా మండల పార్టీ ప్రెసిడెంట్ సూర్య రాజశేఖర్ గౌడ్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మండల రైతు సమన్వయ రైతు అధ్యక్షులు జగదీశ్వరరావు మరియు వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలు అన్నమాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని కళ్యాణ మండల జడ్పిటిసి విజితా రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పిటిసి మాట్లాడుతూ.. రైతన్నకి మేలు చేస్తున్న కేసీఆర్ విమర్శిస్తే పుట్టగతులు లేకుండా పోతారని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. నాలుగు గంటల కరెంటు అవహేళన చేస్తూ మాట్లాడడం రేవంత్ రెడ్డికి తగదని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు భాస్కరరావు , నాయకులు జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ రావు ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, హర్షన్న యువసేన తాలూకా నాయకుడు రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య ,మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ ,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి ,గట్టయ్య, రామ్ లాల్ నాయక్, పుట్ట కృష్ణవేణి రాములు, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి, ఆంజనేయులు, రామచంద్రయ్య, టిఆర్ఎస్ నాయకులు బెట్టరి నాగరాజు, సోమిశెట్టి రాజశేఖర్, విష్ణు వర్ధన్ యాదవ్, గుంటి శేఖర్, విజయకుమార్ ,బీరం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ధర్నా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా నాగర్ కర్నూల్ మండలంలో సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులకు మన మాజీ మంత్రివర్యులు నాగం జనార్ధన్ రెడ్డి కుమారుడు డాక్టర్ శశిధర్ రెడ్డి మద్దతు తెలిపారు. నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు కుసునూరి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు బుషిపాగ రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసిం, కృష్ణయ్య, యూసుఫ్, వెంకట్ రెడ్డి ,కుర్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 8వ రోజు కళ్ళకు గంతలు కట్టుకొని సమ్మె శిబిరం కింద నిరసన చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు స్వామి మల్లేష్ మైబూస్ కతాల్ సురేష్ పరశురాములు ఎల్లయ్య ,రామేశ్వరమ్మ ,బంగారమ్మ ,చిట్టెమ్మ ,శశికళ, ప్రమీల, ఎల్లమ్మ ,పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : గ్రామపంచాయతీ కార్మికులను సమస్యలను వెంటనే పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరింది కళ్ళకు నల్ల బట్టలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు రమేష్ వెంకటయ్య సూర్యం బాలరాజు సురేందర్ మల్లికార్జున్ కృష్ణయ్య రమేష్ సూర్యం పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో 8రోజులుగా చేస్తున్న సమ్మె దగ్గర సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మాట్లాడుతూ వారం రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె మోకాళ్ళపై కూర్చొని వినూత్నంగా నిరసన తెలుపడం జరిగిందన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసులు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎల్ల గౌడ్, దేవమ్మ పెంటమ్మ ,ఈశ్వరయ్య ,చందు, కృష్ణయ్య , మాసూమ్, చెన్నమ్మ, ఈశ్వర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెను విఫలం చేయాలని ప్రభుత్వం, అధికారులు చేస్తున్న వేధింపులను వెంటనే విరమించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మి పతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 8 రోజుకు చేరుకుంది ఈ సమ్మెకు దళిత హక్కుల పోరాట సమితి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పుట్ట కురుమయ, కాంగ్రెస్ పార్టీ చంద్రకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట స్వామి, అర్జున్, పరశురాం ,లక్ష్మయ్య, మల్లేష్, మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రకంటి బాలస్వామి, చంద్రయ్య, సిద్దయ్య ,టి రాముడు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : నియోజకవర్గ కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఎస్పీ మద్దతు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ ,తాలూకా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు పోతుగంటి బాలకృష్ణుడు, ఉపాధ్యక్షుడు సలాకర్,తాలూకా మాజీ కోశాధికారి విష్ణులి, యన్మనబెట్ల గ్రామ సీనియర్ నాయకులు మంచాల రామకృష్ణ, కార్యదర్శి మధు,కురుమయ్య , నార్లపూర్ నాయకులు నిరంజన్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం కండ్లకు గంతలు కట్టుకొని వారి సమస్యలపై నిరసన చేశారు. . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు కలమండల సుల్తాను, ప్రధాన కార్యదర్శి ఎండి హబీబ్, కోశాధికారి సుగుణ, వెంకటస్వామి, వెంకటయ్య, నిరంజన్, లక్ష్మయ్య, బాలకృష్ణ, కార్మికులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: కళ్లకు గంతల కట్టుకొని ఎనిమిదో రోజు నిరసన గ్రామ పంచాయతీ కార్మికుల పై ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులుఅంతటా కాశన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె, కార్యక్రమంలో సుబ్బయ్య కత్తర్ భాష బాలయ్య రాములు వెంకటయ్య చెన్నయ్య రాములు చిన్నమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు, పుస్తకాల పంపిణీ

వంగూరు : వంగూరు మండల పరిధిలోని జాజాల గ్రామంలో గ్రామస్తులైన ఉమ్మడి బుచ్చయ్య ఆధ్వర్యంలో యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి ,బి ఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు జానీ పాష ,స్కూల్ హెచ్ఎం రాధాకృష్ణ ,ఉపాధ్యాయులు శేఖర్ ,యాదయ్య , గోవర్దన్ ,అనిత తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దానం బాలరాజ్

నవతెలంగాణ - తిమ్మాజీపేట



నాగర్ కర్నూల్ జిల్లా అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన దానం బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాధారణ కార్యకర్త నుండి అంచలంచలుగా ఎదిగిన దానం బాలరాజ్ సేవలను గుర్తించిన జిల్లా నాయకత్వం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకు వెళ్లడంతో పార్టీకి సేవలు అందించేందుకు దానం బాలరాజుకు నాగర్ కర్నూల్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పజెప్పారు. అలాగే పార్టీలో చురుకుగా వ్యవహరిస్తున్న కే వరుణ్ కుమార్ ను మండల యూత్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కృష్ణంరాజు జిల్లా అధ్యక్షులు కొణిదెల రాము ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి అనునిత్యం ప్రజల్లో వుండి కష్టపడతామని తెలిపారు. తిమ్మాజిపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ లో ముఖ్య పదవులు రావడంతో పార్టీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'పకడ్బందీగా అభివృద్ధి పనులు చేయాలి'

తెలకపల్లి : మండలంలోని అన్ని గ్రామాలలో పకడ్బందీగా అభివృద్ధి పనులు చేయాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత లు ఏర్పాటు, అవసరమైన చోట కమ్యూనిటీ సోఫిట్స్ ఏర్పాటు చేయాలని, వర్షాకాలం కావడంతో గ్రామాలలో ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధతో శానిటేషన్ పనులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జే భాస్కర్, ఎంపీ ఓ వెంకట్ పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

తెలకపల్లి : మండలంలోని అర్హులైన రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి సందీప్ కుమార్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ నెల 10 నుండి నమోదు ప్రక్రియ ప్రారంభమైందని వచ్చేనెల 5 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కొత్త పాసుబుక్కులు వచ్చిన రైతులు, గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తులు చేసుకోవచ్చని పూర్తి వివరాలతో సంబంధిత గ్రామ ఏ ఈ ఓ లకు తెలపాలని సూచించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

తిమ్మాజీపేట : నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న విత్తన, పురుగుల మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ తనిఖీలు నిర్వహించి శాంపుల్ సేకరించారు. స్టాక్ ఎంత ఉంది. బిల్ బుక్స్ నమోదు చేస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు.

రైతులు రైతు బీమా చేసుకోవాలి

నవతెలంగాణ -తాడూరు

కొత్తగా పాసుబుక్కులు వచ్చిన రైతులు రైతు బీమా చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి వ్యవసాయ పథకాలలో ఒకటేనా రైతు బీమా పథకం సంబంధించిన దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ అన్నారు. రైతు బీమాకు 59 సంవత్సరాలకు తక్కువగా, 18 సంవత్సరాలకు ఎక్కువగా ఉన్న రైతులు అర్హులు. వచ్చేనెల ఆగస్టు ఐదో తారీకు వరకు కొత్తగా పాస్ బుక్ లో వచ్చిన ప్రతి ఒక్క రైతు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంద్రకల్ గ్రామంలో రైతు బీమా నమోదు చేసుకోని వారి సంఖ్య 300 ఐతోలు గ్రామంలో రైతు బీమా నమోదు చేసుకొని వారి సంఖ్య 227 ఉన్నారని వెంటనే రైతు బీమా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.

ఇంటింటికీ టీడీపీ

తెలకపల్లి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశం మేరకు గురువారం మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ పొనుగోటి శ్రీపతిరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ ,పార్లమెంట్ కార్యదర్శి ఎండి జాఫర్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మ కురుమయ్య ల ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి టీడీపీ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లకు జూలై 31

కందనూలు : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ నాగర్ కర్నూల్ లెర్నర్ సపోర్ట్ సెంటర్(స్టడి సెంటర్) నందు 2023-24 విద్యా సంవత్సరంకి గాను డిగ్రీ అడ్మిషన్ పొందుటకు జూలై 31 చివరితేది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు, కావున విద్యార్థులు ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా ఏదైనా రెండు సంవత్సరాలు డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు లేదా ఐటిఐ ,పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన వారు అంబేద్కర్ సార్వత్రిక డిగ్రీలో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు, కావున ఇట్టి అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జూలై 31 వరకు అడ్మిషన్ పొందాలని మరిన్ని వివరాలకు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు లేదా 7382929779 నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు డాక్టర్ సుధాకర్ లాల్ డి ఎం హెచ్ ఓ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము నకు సంబంధించి వైద్యాధికారులకు క్లస్టర్ సిబ్బందికి ఎమ్మెల్యే హెచ్ పి లకు శిక్షణ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో మాట్లాడుతూ ఎన్డిడి కార్యక్రమం 20 జూలై 2023 రోజున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు సంవత్సరములు మొదలుకొని 19 సంవత్సరముల వయసుగల వారు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను వేసుకోవాల్సిందిగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్ డిఐఓ ,డాక్టర్ వెంకట దాస్ డాక్టర్ తారా సింగ్ డాక్టర్ కృష్ణమోహన్ డాక్టర్ భీమా నాయక అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు క్లస్టర్ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నరసింహ మీడియా అధికారి రేనయ్య డిపిఓ ఆర్ శీను చారి మొదలగు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి..

ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని.. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై కొనసాగుతున్న సమ్మె 8వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు జగన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పరుశరామ్, సత్యనారాయణ, ఆంజనేయులు, సంజన్న,వెంకటయ్య, బాలయ్య, ఎల్లమ్మ చెంద్రయ్య, ఆంజనేయులు, తిరుపతమ్మ నారాయణ.కృష్ణయ్య, పాల్గొన్నారు.

బ్రిడ్జీ నిర్మాణానికి భూమిపూజ : ఎమ్మెల్యే



నర్వ : పెద్దకడుమూర్ - కొత్తపల్లి మధ్యలో గజ్జలమ్మ వాగుపై వంతెన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దకడుమూర్, కొత్తపల్లి గ్రామాల ప్రజల కోరిక మేరకు.. వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. బ్రిడ్జీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు కాగా పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.బ్రిడ్జీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించుచున్న వాల్మీకి బోయ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీపీ జాయరాములు, సర్పంచ్ సంధ్య,వైస్ ఎంపీపీ వీణావతితో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభిం చారు.అనంతరం వాల్మీకి మహర్షి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రైతుబంధు మండల అధ్యక్షుడు మండల చిన్నయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, వెంకటేశ్వర్ రావు,వాల్మీకి సంఘం మండల అధ్యక్షులుగడ్డం నరసింహులు, సుధీర్, ఉమాపతి, అయ్యన్న, బిఆంజనేయులు, ఎం శ్రీనివాసులు, ఎం. రాములు, కృష్ణయ్య, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే అబ్రహం



ఉండవల్లి : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు.గురువారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్లంపూర్ మానవపాడు ఉండవెల్లి , ఇటిక్యాల, రాజోలి ,వడ్డేపల్లి , ఐజ మండలాల్లోని 33 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 13 లక్షల 33 వేల 300లు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయంగా చికిత్సల నిమిత్తం భరోసా కల్పిస్తుందని తెలిపారు. అలాగే జిల్లా షెడ్యూల్ కులాల శాఖ అధికారులు ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న దంపతులకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా రెండు లక్షల 50 వేలు అందజేసినట్లు తెలిపారు. అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐజ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గోపాలమ్మ,రాజుకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థిక సహాయం అందజేశారు. నిరుద్యోగులుగా ఉండి జీనోపాధి కోసం ఇలాంటి వారికి ప్రభుత్వం చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మరికల్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా



మరికల్ : రైతన్నను అవమానపరిచేవిధంగా కుట్రపూరిత రేవంత్ రెడ్డి వ్యాఖ్యాలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నారాయణపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయ కులు ,మరికల్ సర్పంచ్ కస్బె గోవర్ధన్, బీఆర్ఎస్ ఎంపీపీ రవికుమార్, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు తిరుపతయ్య , ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి , యూత్ మండల అధ్యక్షులు గొల్ల రాజేష్ ,ఎంపీటీసీ సీమ గోపాల్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి గూప నర్సిములు, ఇబ్రహీంపట్నం ఉపసర్పంచ్ పాపి రెడ్డి ,సీనియర్ నాయకులు రాజమూర్ కొండారెడ్డి,రామస్వామి , జగదీశ్వర్ , పసుపుల ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, కృష్ణయ్య, సుధాకర్‌గౌడ్, రామన్‌గౌడ్, వెంకటేష్ గౌడ్ ,ఎల్లిగండ్ల సీనియర్ నాయకులు ప్రకాష్, బాలకృష్ణ ,శ్రీని వాసులు , వార్డు సభ్యులు , గొల్ల విజయ్ , నాగరాజు ,నారాయణ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి



నారాయణపేటటౌన్ : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటు అయితే అంధకారమే అవుతుందని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తుందని అన్నారు. నాటి కాంగ్రెస్ హయాంలో అంధకారమే తప్ప రైతులకు కరెంటు ఇచ్చింది లేదని ఎద్దేవా చేశారు. మండల అధ్యక్షుడు వేపూరి రాములు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ మన ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్నారని, రైతులకు 3 గంటలు విద్యుత్ చాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యాలు హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఇష్టం వచ్చినట్లు మాట్లా డుతుంటే బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఊరుకోరని హెచ్చరించారు. రైతులకు బేసరత్తుగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. గల్లి నాయకులు మాట్లాడిన ధోరణిలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడడం సరైంది కాదన్నారు. టీ పీసీసీ అధ్యక్ష పదవికి వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బోయ లక్ష్మణ్, దొడ్డి కథలప్ప(కార్తీక్), ఆలేనూర్ వినోద్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సెల్ రద్దు చేయాలి

నారాయణపేటటౌన్ : రాజకీయ పార్టీలలో బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ మాదిరిగా ఓసీ సెల్ ఏర్పాటు చేయాలని బీసీ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి బాలరాజు యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా నియోజకవర్గ బీసీసేన స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్లాడు తూ కుల గణనకు మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలలో బీసీసెల్ కూడా నిషేధించాలన్నారు. దేశంలో మెజార్టీగా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి కారణాలు సమీక్షిస్తూ రాబోవు ఎన్నికలలో బీసీల భవిష్యత్‌ను ఆదర్శంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. కుల గణనకు మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలలో బీసీ సెల్ కూడా నిషేధించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ సెల్ రద్దు చేయకపోతే అన్ని పార్టీలలో ఓసీ సెల్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో అన్ని రాజకీయ పార్టీలల్లోనూ అన్ని సెల్స్ రద్దు చేయాలన్నారు. రాజకీయ పార్టీల మేనిఫెస్టోకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జేపీ రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 శుక్రవారం 14 జులై 2023

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి : రాఘవచారి



మరికల్ : ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు. మండలంలోని ఎగ్లాస్పూర్ గేటు వద్ద ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని జులై 1న ప్రారంభమైన నిరవధిక రిలే ధర్నాలు గురువారానికి 13వ రోజుకు చేరాయి. ఈ ధర్నాలో అంబేద్కర్ సంఘం కొడంగల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గౌరగళ్ళ కృష్ణ, ప్రజాకళా మండలి, నారాయణపేట నాయకులు రమేష్ , అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ సుదర్శన్, రైతులు రామచంద్రయ్య , దేవేందర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బీ వెంకటయ్య, మధు, కురుమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీలను ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ రాజకీయ నాయకులందరూ వ్యతిరేకించిన, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయ నాయకులు ఎందుకు నోరు మెదపడంలేదని ప్రశ్నించారు. ఈ కంపెనీ ఏర్పాటుతో ఉపాధిని కోల్పోయే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి
- కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

ఊట్కూర్ : కార్మికులతో చర్చలు జరిపి గ్రామ పంచా యతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్య దర్శి జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. గురు వారం గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎనిమిది గంటల పని దినా న్ని అమలు చేయాలని అన్నారు. వారంతపు , పండుగలు, జాతీయ అర్జిత సెలవు దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయడంతో పాటు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశా రు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్‌ల కు రూ.15వేల 600లు చెల్లించాలని, పంపు ఆపరేటర్లు , ఎలక్ట్రిషన్లు , డ్రైవర్లు , కార్ బార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 నిర్ణయి ంచాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి దహన సంస్కారాల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం కుటుంబం సభ్యుల్లో ఒకరికీ ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు.ఇన్సూరెన్స్‌ను ఐదులక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రమాదం జరిగిన మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరహాన్ని ఇవ్వాలని అ న్నారు. దీన్ని అమలు చేసి పోస్ట్ ఆఫీస్ బీమా ద్వారా చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణతో పాటు పెద్దసంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి

జోగులాంబ గద్వాల : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీపీఐఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జీపీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఆంజనేయులు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినె ంట్ చేయాలని, వేతనాలను పెంచాలని, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు.జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న సమ్మె ..

మల్దకల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యం ఎదుట చేపట్టిన సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఏఐటీయూసీ జోగులాంబ గద్వాల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కా"జి. రంగన్న ఎల్యూర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలను పెంచాలని, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

సమ్మెను విరమింపజేయాలి : రవినాయుడు

గట్టు : కార్మికులతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కర్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఆవరణంలోని గ్రామ పంచాయతీ వర్కర్లు సమ్మెను కొనసాగించారు. ఈ సమ్మెకు జాతీ య కాంగ్రెస్ పార్టీ వర్కర్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికులు గత 8 రోజులుగా తమ డిమాండ్స్ పరిష్కరి ంచాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వర్కర్లే ఉండరన్న సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్లని మల్టీపర్పస్ విధానం పేరుతో తీసివేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దున్నపోతు మీద వర్షం కురిసి నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే గ్రామపంచాయతీ వర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై సమ్మె చేస్తున్న కార్మికులకు ప్రజాపంథా పార్టీ భుజం భుజం కలుపు తుందని అన్నారు.సమ్మె చేస్తున్న కార్మికులు తో చర్చలు జరపకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మనోహర్, రవి కుమార్, రాఘవేంద్ర రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ గట్టు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఊట్కూర్‌లో..


మల్దకల్‌లో..


గట్టులో..


గద్వాలలో..

ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష


నర్వలో..


ఊట్కూర్‌లో..

నర్వ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి సవత్సరం నిర్వహించే హరితహారం కార్యక్రమంలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం నర్వ మండలంలోని పాతర్చెడ్ గ్రామం నుంచి నర్వ మండల కేంద్రంకు వెళ్లే ప్రధాన రహదారి పొడవునా హరితహారంలో భాగంగా నాటే మొక్కలను నారాయణ పేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు మీటర్లకు తగ్గకుండా ఎత్తు ఉన్న మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. చెరువు కట్టలపై పూల మొక్కలు, పండ్ల మొక్కలతో పాటు నీడను ఇచ్చే మొక్కలను నాటాలన్నారు. నర్వ మండలం యాంకి గ్రామ పంచాయతీపరిధిలోని ఎవెన్యూ ప్లాంటేషన్ సందర్శించి ఫిట్టింగ్ ప్లాంటేషన్ త్వరగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. అంతకుముందు పాతర్చేడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతి గదిలోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వెలుగు అభ్యాస మిత్ర 45 రోజుల కార్యచరణ ప్రణాళిక 2023-2024 బేస్ లైన్ టెస్ట్ నిర్వహణను గురించి కనుక్కొని సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిసున్న బేస్ లైన్ టెస్ట్‌పై అక్కడ ఉన్న విద్యార్థులు, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. 45 రోజుల కార్యాచరణ ప్రణాళికలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ కుమార్, ఏపీఓ మోగులప్ప, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ ..

ఊట్కూర్ : మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , ముగ్దుంపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ,ఉన్నత పాఠశాల, పులిమామిడిలోని కస్తూర్బా పాఠశాలలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ మాయం క్ మిత్తల్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో కిచెన్ రూమ్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పహరీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేసి సమయానికి కోడిగుడ్లు అందుతున్నాయా పిల్లలకు బాలామృతం అందిస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరాతీశారు.

ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలి : ఎంపీడీఓ



ఊట్కూర్ : హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు. గురువారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తి ప్రాస్ పల్లి శివారులో ఊట్కూర్ మెయిన్ రోడ్డుకు గుంతలు తీసే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాటే మొక్క పెద్దగా రెండు మీటర్లు తగ్గకుండా ఉండాలని సూచించారు. మొక్కలు నాటడానికి గుంతలు తీసే పనులు వేగవంతం చేయాలన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం..

మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి గాంధీనగర్ వరకు గురువారం ఏం ఏం ఆర్ కింద రూ.35 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కృషి మేరకు ఈ పనులు కొనసాగుతున్నాయని స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల స్థానిక ఉపసర్పంచ్ హిబాదుల్ రహిమాన్ , బీఆర్ ఎస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల అందజేత : మల్దకల్, గట్టు ఎంపీపీలు


మల్దకల్‌లో..

మల్దకల్ / గట్టు : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఎంపీపీ వై.రాజారెడ్డి మండలంలోని బిజ్వారం, మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థి విద్యార్థునులకు ఉచిత బస్ పాస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులకు బస్ పాస్ పట్ల ఆర్థిక భారం పడకూడదనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహ కారంతో గద్వాల నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల గ్రామాల పాఠశాలలో చదివే సుదూర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్ లు అందుకోవడం గొప్ప సువర్ణావకాశంగా ఉంటుందన్నారు. విద్యార్థులు చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులు చదువతోపాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. జెడ్పీహెచ్ ఎస్‌కు తనవంతు సహా య సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత బస్ పాస్ పంపిణీ కార్యక్ర మాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అయా కార్యక్రమాల్లో సర్పంచ్ పీ.లక్ష్మన్న, గద్వాల ఆర్టీసీ సిబ్బంది సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బస్వారాజ్, గట్టు మండల బీఆర్ ఎస్ నాయకులు ఎస్. రాము నాయుడు, జీ. బజారి, జీ. సంతోష్, టీఆర్ఎస్ వెంకటేష్, వీరారెడ్డి, నవీన్ చారి, పూగ్యల తిమ్మప్ప, బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


గట్టులో..

ఘనంగా ఎమ్మెల్యే సతీమణి జన్మదినం

గట్టు : టీఆర్ఎస్ కార్యకర్తలు, బీ కే ఎస్ ఆర్ వస్తావా యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి జన్మదిన వేడుకలను గురువారం ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పాలు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్లజ్యోతి జన్మదినం సందర్భంగా గట్టు మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, పండ్లు , బ్రెడ్‌ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గాజుల ప్రాణేష్ , నవీన్ చారి, వడ్డే వీరన్న , తెలుగు ఈరన్న , డోలు వెంకటేష్, వడ్డే నర్సింహులు, శ్రీధర్ , వడ్డే బొజ్జన్న , అలీ , ఖాజా , తిమ్మప్ప , కరెప్ప తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ : పీహెచ్‌సీ వైద్యులు

ఉండవల్లి : ఉమ్మడి మండలంలోని గర్భిణులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రిజ్వానా మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం ఉమ్మడి మండలంలోని 25 గ్రామపంచాయతీ నుంచి 72 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ అందజేశారు. కిట్టు ద్వారా గర్భవతులు ఆరోగ్యకరంగా ఉండేందుకు అందులో పోషకాలతో కూడిన ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ, చంద్రన్న, రాధా, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం

మల్దకల్ : షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధమైన ఘటన నీలిపల్లి నుంచి మల్దకల్ కొచ్చే రహదారిలో బ్రిడ్జీ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మేల్పల్లి గ్రామానికి చెందిన నరేష్‌కు సంబంధించిన కారు మరో వ్యక్తి కారుతో పని ఉండి కారు యజమాని నరేష్‌ను అడిగి కారుని తీసుకుపోయాడు. నీలిపల్లి నుంచి మల్దకల్ కొచ్చే రహదారిలో బ్రిడ్జీ సమీపంలో కిందరాయి ఇంజన్‌కు తాకడంతో మంటలు చెల్లరేగినట్లు నరేష్ బావ వెంకటేష్ తెలిపారు.

నారాయణపేట రూరల్ ఎస్సైగా జయప్రసాద్



నారాయణపేటటౌన్ : నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఎస్సై ఎస్. జయప్రసాద్ నియామకం. గురువారం ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేసి ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి, త్వరలో నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ ఓపెనింగ్ చేయడం జరుగు తుందని తెలిపారు. ఇతను ఇంతకుముందు మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా రావడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

పైకప్పు కూలి తండ్రి, కూతురుకు గాయాలు

నారాయణపేట టౌన్ : వర్షానికి ఇంటి పై కప్పు కూలిపోయి తండ్రి, కూతురికి తీవ్ర గాయాలైన ఘటన బాపన్‌పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామంలో ఊషపోళ్ల పాండు తన కూతురు ఇంట్లో ఉన్న సమయంలో ఆకస్మికంగా ఇంటి పై కప్పు కూలిపోవడంతో ఊషపోళ్ల పాండు, ఆయన కూ తురు శ్రీదేవికి గాయాలయ్యాయి. ఇది గమనించిన చుట్టూ పక్కల వారు నారాయ ణపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తు న్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ, గ్రామ స్తులు మాట్లాడుతూ వర్షాకాలంలో ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసపోళ్ళ నారాయణ, రాములు , నర్సింహులు, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.